ప్రజల ఆశీర్వాదమే జగనన్న బలం


ఎస్వీపురంలో ప్రభుత్వ పాలనపై ప్రజాతీర్పు కోరుతున్న రామ్‌ప్రసాద్‌రెడ్డి


పుత్తూరు: సంక్షేమ బుక్‌లెట్ అందజేస్తున్న నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మధుసూదనరెడ్డి

పుత్తూరు: ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల ఆశీసులే కొండంత బలమని పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా సోదరుడు, వైఎస్సార్‌సీపీ నేత వై.రామ్‌ప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలం ఎస్వీపురం సచివాలయంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి పల్లె నిద్ర చేశారు. గ్రామంలో బుధవారం ఉదయం గడప గడపకు వెళ్లి గత నాలుగున్నరేళ్లలో ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు, చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజా తీర్పును కోరారు. రామ్‌ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నేడు రాష్ట్ర ప్రజలందరూ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో ఎంతో సంతోషంగా ఉన్నారని చెప్పారు. ఈ సంతోషం ఇలాగే కొనసాగాలంటే ఏపీకి జగనన్న మళ్లీ సీఎం కావాల్సిందేనని తేల్చి చెప్పారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉపేంద్రరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు దొరస్వామి, సబ్రమణ్యంరెడ్డి, యాదవేంద్రరెడ్డి, సుధీర్‌రెడ్డి, మధు, రవి, వాసు, రాజశేఖర్, ఉమాపతి, నందయ్య, కిరణ్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, నవీన్, రమేష్, గిరీష్, రాజేంద్ర, సురేష్‌రాజు పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే సీఎం జగనన్న కావాలి

గంగాధర నెల్లూరు: మండలంలోని వేపంజేరి గ్రామ సచివాలయంలో బుధవారం గ్రామ సర్పంచ్ వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మాజీ మండల కన్వీనర్ సురేంద్రరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం జగనన్న పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు నవరత్నాలను 99 శాతం నెరవేర్చారని అన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో జగనన్న దేశానికే ఆదర్శం అని, అలాంటి సీఎం ఆంధ్రప్రదేశ్‌కు ఉండడం మన అదృష్టం అన్నారు. వేపంజేరి గ్రామ పంచాయతీ అభివృద్ధి, నవరత్నాల పథకాల ద్వారా రూ.22 కోట్ల ఖర్చు పెట్టారని తెలిపారు. ఈ ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. అనంతరం సచివాలయంలో మండల నాయకులు, ప్రజలతో కలిసి సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్ధి పొందారో తెలిపే పట్టికను ఆవిష్కరించి, పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ సుధాకర్, ఈఓపీఆర్డీ రాఘవేంద్ర రాజు, ఎంపీటీసీ రామచంద్రారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ వెంకటేష్ రెడ్డి, నాయకులు సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదల పక్షపాతి జగనన్న

నగరి పార్టీ పరిశీలకులు మధుసూదనరెడ్డి

పుత్తూరు: సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలుచేస్తున్న జగనన్న పేదల పక్షపాతిగా చెరగని ముద్ర వేశారని నగరి నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మధుసూదనరెడ్డి అన్నారు. మండలంలోని ఉత్తరపుకండ్రిగ గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ముందుగా సచివాలయ పరిధిలో అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని తెలిపే బోర్డును ప్రారంభించారు. గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండా ఎగుర వేశారు. అనంతరం గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించి ప్రజాతీర్పును కోరారు. ప్రజలందరూ జగనన్న పాలనకు 10కి 10 మార్కులు వేసి మళ్లీ జగనన్నే రావాలని నినదించారు. మధుసూదన రెడ్డి మాట్లాడుతూ జగనన్న సీఎం కాగానే సంక్షేమ సామ్రాజ్యాన్ని స్థాపించారని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి పనుల నుంచి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రతిపక్షాలు అసత్యపు ప్రచారాలు చేస్తున్నాయని తెలిపారు. దీన్ని తిప్పికొట్టేందుకు పార్టీ శ్రేణులు బాధ్యతగా పనిచేయాలని కోరారు. దేశంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో కొత్తగా ప్రవేశ పెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మరోసారి జగన్‌కే పట్టం

నగరి : ప్రజలంతా మరోసారి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఎంపీపీ భార్గవి అన్నారు. మండలంలోని ముడిపల్లి గ్రామంలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. గ్రామంలో సంక్షేమ అజెండాను ఎగురవేసి సచివాలయ పరిధిలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమం గణాంకాలతో వివరించే డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. సమావేశంలో ఆమె మాట్లాడుతూ పండ్లున్న చెట్టుకే రాళ్లదెబ్బలెక్కువ అన్న చందాన పేదలకు పథకాలు అమలు చేస్తున్న జగన్‌మోహన్ రెడ్డిపైనా, వాటిని సమర్థవంతంగా అందిస్తున్న మంత్రి రోజమ్మపైనా ప్రతిపక్షాలు బురదచల్లుతున్నాయని పేర్కొన్నారు. ఇది ప్రజలు గమనించాలని మంచికి అండగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లీలామాధవి, వైస్ ఎంపీపీ కన్నియప్ప, సర్పంచ్ ప్రకాష్, ఎంపీటీసీ సులోచనమ్మ, మండల సచివాలయ కన్వీనర్ హరి, మాజీ ఎంపీపీ జయచంద్రారెడ్డి, నాయకులు భాస్కర్ రెడ్డి, గోవిందయ్య, కె.వెంకటేశ్వర్లు, గుణశేఖర్, రామ్మూర్తి, టీపీ శేఖర్, పురుషోత్తం, చంద్ర, సోమశేఖర్, చంద్రశేఖర్ నాయుడు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిని గెలిపించుకుందాం

చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో పథకాలు అమలు చేసిన సంక్షేమ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ గెలిపించుకుందామని మంత్రి సోదరుడు వై.రామ్‌ప్రసాద్ రెడ్డి అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వీకేఆర్ పురం గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఇంటింటికీ వెళ్లి పథకాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ భార్గవి, వైస్ ఎంపీపీలు కన్నియప్ప, ఢిల్లి, ఆర్బీకే చైర్మన్ బుజ్జిరెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ హరి, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

సీఎం జగనన్నతోనే సంక్షేమం

పెనుమూరు(కార్వేటినగరం) : రాష్ట్రానికి సుపరిపాలన అందించాలంటే ఒక్క జగనన్నతోనే సాధ్యమని ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని చింతపెంట సచివాలయంలో ఏపీకి జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించారు. పథకాల బోర్డును, పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ హరికృష్ణ, ఎంపీటీసీ సుబ్రమణ్యం రెడ్డి, ఎంపీడీఓ నీలకంఠేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.



నగరి: డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ భార్గవి, సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న మంత్రి సోదరుడు రాంప్రసాద్ రెడ్డి


పెనుమూరు: సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఏఎంసీ చైర్మన్ నాయకులు


పాలసముద్రం: సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు


పాలసముద్రం: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు


జీడీ నెల్లూరు : వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

హామీలను నెరవేర్చిన ఘనత సీఎం జగనన్నదే

పాలసముద్రం : రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత నేతగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే అని జెడ్పీటీసీ సభ్యుడు అన్బళగన్, మండల కన్వీనర్ తులసిరామ్ యాదవ్ తెలిపారు. బుధవారం పాలసముద్రం గ్రామ సచివాలయ పరిధిలో సర్పంచ్ అయ్యప్ప, ఎంపీటీసీ గోవింద రాజ్ సమక్షంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో భాగంగా ఎంపీడీఓ విద్యావతి, ప్రజాప్రతినిధులు సచివాలయంలో సంక్షేమ లబ్ధిదారుల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు దివంగత సీఎం వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించి, పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో ఆర్బీకే చైర్మన్ పోలయ్య, జేసీఎస్ మండల కన్వీనర్ వేణు, పుత్తూరు కేశవరెడ్డి, నరసింహులు నాయుడు, చంద్రశేఖర్‌రాజు, ఆనందన్, కుట్టి, వరదరాజు, సిద్ధ మందడి, రాజామణి, గోపాల్, సుమన్, వెంకటేష్, కుట్టి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

డిగ్రీ కళాశాల పనితీరు భేష్!


మాట్లాడుతున్న ఆడిటర్ లత

పుత్తూరు: స్థానిక ఎస్ఆర్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని విభాగాల పనితీరు సంతృప్తికరంగా ఉందని విద్యా శాఖ ఆడిటర్ సీ.ఎస్.లత తెలిపారు. కళాశాలలో మరో ఆడిటర్ ఎ.ఇందిరాప్రియదర్శినితో కలిసి ఆమె బుధవారం పరిపాలన సంబంధమైన తనిఖీలు నిర్వహించారు. విద్యా సంబంధమైన అన్ని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన ఎక్సిట్ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కళాశాల అభివృద్ధితోపాటు న్యాక్‌లో మంచి గ్రేడింగ్ సాధించడానికి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జి.శ్రీనివాసులురెడ్డి, అధ్యాపకులు కోటేశ్వరయ్య, వీరయ్య, సుజన, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సుకు తప్పిన ప్రమాదం


పాఠశాల బస్సును ఢీకొనడంతో దెబ్బతిన్న ఇన్నోవా కారు ముందుభాగం

గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండలం వీరకనెల్లూరు గ్రామంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి వారి మంచినీళ్ల కొలను వద్ద బుధవారం సాయంత్రం ఓ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సుకు పెను ప్రమాదం తప్పింది. స్థానికుల వివరాల మేరకు.. పాఠశాల వదలిన వెంటనే బస్సులో వీరకనెల్లూరు గ్రామానికి విద్యార్థులను తీసుకొస్తుండగా ఎదురుగా వస్తున్న ఇన్నోవా కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో పాఠశాల బస్సులోని విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

క్షయవ్యాధిపై అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మోహన్‌కృష్ణ

పాలసముద్రం : క్షయవ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, వ్యాధి సోకిన వారు మందులు సకాలంలో వాడితే పూర్తిగా తగ్గిపోతుందని పీహెచ్‌సీ వైద్యాధికారి మోహన్‌కృష్ణ తెలిపారు. బుధవారం పాలసముద్రం బీసీ బాలికల హాస్టల్ విద్యార్థులకు సూపర్‌వైజర్ సుశీల, మురళి ఆధ్వర్యంలో క్షయవ్యాధిపై అవగాహన కల్పించారు. డాక్టర్ మోహన్‌కృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చే నెల నుంచి క్షయవ్యాధుల నిర్మూలనకు టీకాలు వేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. క్షయవ్యాధికి గురైనవారు వైద్యులను సంప్రదించి డాట్ పద్ధతిలో మందులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో వార్డెన్ కోటేశ్వరన్, సిబ్బంది పాల్గొన్నారు.

పనితీరు మెరుగుపడాలి

నగరి : రైతు భరోసా సిబ్బంది పనితీరు మెరుగుపరచుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి జె.మురళీకృష్ణ అన్నారు. నగరి వ్యవసాయ కార్యాలయంలో బుధవారం డివిజన్‌లోని వ్యవసాయాధికారులందరితో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు అమలు, వ్యవసాయ అధికారులు, రైతుభరోసా సిబ్బంది పనితీరుపై చర్చించారు. ఎరువులను రైతుభరోసా కేంద్రంలోనే రైతులకు అందించాలని స్పష్టం చేశారు. అన్ని సమయాల్లోను రైతులకు అందుబాటులో ఉండాలని చెప్పారు. వారి సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ సౌభాగ్యలక్ష్మి, ఆరు మండలాల వ్యవసాయాధికారులు ఎం.రాఘవేంద్ర యాదవ్, ఢిల్లీప్రసాద్, తులసిరామ్, రజిని, నర్మదా, వందన పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన


శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్లు

పుత్తూరు: క్యాన్సర్ వ్యాధిపై ప్రత్యేకించి మహిళలు అవగాహన కలిగి ఉండాలని టాటా ట్రస్ట్ అధికారి హేమంత్ తెలిపారు. స్థానిక రాస్ మహిళా పొదుపు సంఘ సభ్యుల సౌకర్యార్థం బుధవారం టాటా ట్రస్ట్, స్వీకార్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మహిళల్లో గర్భసంచి, బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు. అయితే తొలిదశలో గుర్తిస్తే క్యాన్సర్‌ను జయించవచ్చని చెప్పారు. శిబిరంలో 115 మందికి రక్తపోటు, మధుమేహం, హెపటైటిస్ బి, నోటి, రొమ్ము, గర్భాశయం క్యాన్సర్లకు సంబంధించి పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాస్ అధికారులు రవి, ప్రకాష్, తేజు, శేఖర్, శివ, రెడ్డికుమారి, మోహతాజ్ తదితరులు పాల్గొన్నారు.

రోజమ్మ మేలు మరువలేం


పుత్తూరులో పౌష్టికాహారం అందుకున్న గర్భిణులు


నగరిలో పౌష్టికాహారం అందుకున్న గర్భిణులు

పుత్తూరు: ప్రతి బుధవారం కడుపు నిండా మంచి భోజనం పెడుతున్న మంత్రి రోజమ్మ రోజు మేలు మరువలేమని గర్భిణులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం పరీక్షల నిమిత్తం వచ్చిన గర్భిణులకు 'రోజా చారిటబుల్ ట్రస్ట్' ఆధ్వర్యంలో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ ప్రతి బుధవారం ప్రత్యేక పరీక్షల కోసం వచ్చిన గర్భిణులందరికీ పౌష్టికాహారం అందించిన మంత్రి రోజా పదికాలాల పాటు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం చికిత్స నిమిత్తం వచ్చిన గర్భిణులకు, వారి సహాయకులకు విజిటబుల్ ఫలావ్, వైట్ రైస్, గుడ్డు, కరీస్, పచ్చడి, సాంబారు, రసం, పెరుగు అన్నం, చిక్కీ, అరటి పండును అందించారు. కార్యక్రమంలో ఆస్పత్రి డెవలప్‌మెంట్ మెంబర్స్ నారాయణస్వామి, పుష్పమ్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆకలి తీరుస్తున్న రోజమ్మ

నగరి : ప్రభుత్వ ఆస్పత్రికి వైద్య పరీక్షల నిమిత్తం వచ్చే గర్భిణులకు బుధవారం రోజా చారిటబుల్ ట్రస్టు ద్వారా ఉచితంగా పౌష్టికాహారం అందించారు. గర్భధారణ పరీక్షల సమయంలో ఆస్పత్రిలో ఉండాల్సి వచ్చే వారు భోజనానికి ఎలాంటి ఇబ్బందులు పడకూడదని ఉచిత భోజనం అందించే మహత్తర కార్యక్రమాన్ని మంత్రి ఆర్కేరోజా నిరంతరంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా చికిత్స నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన గర్భిణులు, వారితో పాటు వచ్చిన పెద్దలు, పిల్లలకు ఉచితంగా వెజిటబుల్ రైస్, గుడ్డు, పుదినా చట్నీ, చిక్కీ, అరటిపండు, రైతాతో కూడిన పౌష్టికాహారం అందించారు. మెడికల్ సూపరింటెండెంట్ ప్రభావతి, ఆర్ఎంవో మంజుల, నర్సింగ్ సూపరింటెండెంట్ రాజారత్నమ్మ గర్భిణులకు భోజనం పంపిణీ చేశారు. పౌష్టికాహారం అందుకున్న గర్భిణులు రోజమ్మ మేలు మరువలేనిదంటూ కృతజ్ఞతలు తెలిపారు.

అయోధ్య రాముడి అక్షింతలు జీడీ నెల్లూరుకు..

గంగాధర నెల్లూరు: శ్రీరామ జన్మభూమి అయోధ్య నుంచి వచ్చిన పవిత్రమైన అక్షింతలు బుధవారం మధ్యాహ్నం జీడీ నెల్లూరుకు చేరాయి. రామ జన్మభూమి కమిటీ వారి ఆదేశాల మేరకు దేశంలోని ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికీ శ్రీరాముడి పవిత్ర అక్షింతలను చేరవేయాలనే ఉద్దేశంతో బుధవారం వేల్కూరు రోడ్డులో ఉన్న శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహం నుంచి మేళతాళాలతో శ్రీరాముడి సంకీర్తలను పాడుకుంటూ ఊరేగింపుగా తెచ్చి జీడీ నెల్లూరు గ్రామ సర్పంచ్ వీసీ సుబ్రమణ్యంకు అప్పగించారు. అనంతరం ఆయన స్వామివారి పవిత్రమైన అక్షింతల పాత్రను శిరస్సుపై ఉంచుకుని గ్రామ వీధుల్లో ఊరేగింపుగా ఎగవూరులోని సీతారామాంజనేయ భజన మందిరం వద్దకు తీసుకువచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీరాముల వారి చిత్రపటం, పవిత్రమైన అక్షింతలు ప్రతి ఇంటికీ అందజేస్తామని సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో సుధాకర్, బుజ్జిబాబు, గుణ, సుందర్ రాజ్, శివ, నారాయణమూర్తి, శ్రీరామ భక్తులు పాల్గొన్నారు.


పవిత్రమైన అక్షింతలను ఊరేగింపుగా తీసుకువస్తున్న సర్పంచ్ వీసీ సుబ్రమణ్యం

'ఆడుదాం-ఆంధ్ర'ను విజయవంతం చేద్దాం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ మోహన్‌మురళి

కార్వేటినగరం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఆడుదాం - ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎంపీడీఓ మోహన్‌మురళి పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని డీఎం పురం, కొటార్వేడు, గోపిశెట్టిపల్లి అన్నూరు, సచివాలయాల్లో ఆడుదాం- ఆంధ్ర సర్వే కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని సచివాలయాల పరిధిలోని గ్రామాల్లో ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమంపై అవగాహన కల్పించి ఖోఖో, వాలీబాల్, క్రికెట్, బ్యాడ్మింటన్ క్రీడలపై ఆసక్తి కలిగిన వారిని గుర్తించాలని సూచించారు. క్రీడాకారుల కోసం సర్వే చేసి 26వ తేదీ నుంచి ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఆయా సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేసుకోవాలన్నారు. మండల స్థాయి క్రీడల్లో ప్రతిభ కనబరచిన వారిని నియోజకవర్గస్థాయి, అలాగే జిల్లాస్థాయిలో పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. క్రీడల్లో గెలుపొందిన వారికి రూ.10 వేల నుంచి రూ.50 వేల వరకు బహుమతి అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 మనోజ్‌కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి అంబలం పూజ

గంగాధర నెల్లూరు: మండల కేంద్రంలోని అల్లియల్లమ్మ తల్లి దేవస్థానం మండపంలో బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి అంబలం పూజ వైభవంగా జరిగింది. కార్తీకమాసం సందర్భంగా జీడీ నెల్లూరు గ్రామంలోని అయ్యప్ప మాలధారులు కఠిన ఉపవాస దీక్షతో భక్తి శ్రద్ధలతో అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు చేపట్టి, విద్యుత్ దీపాలతో అలంకరించి అత్యంత నియమాలతో అంభలం కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలు అయ్యప్ప స్వామి భజనలతో మార్మోగాయి. కార్యక్రమంలో గురుస్వామి మునస్వామి, గ్రామ సర్పంచ్ సుబ్రమణ్యం, అల్లియల్లమ్మ ఆలయ ధర్మకర్త రవీంద్రా రెడ్డి, రామాచారి, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా చండీయాగం

తిరుపతి కల్చరల్: శ్రీకపిలేశ్వరస్వామి వారి ఆలయంలో (శ్రీకామాక్షి అమ్మవారి హోమం) చండీ యాగం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. కార్తీకమాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో విశేష పూజ, హోమ మహోత్సవాలు బుధవారం నుంచి ఈనెల 30వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు జరగనున్నాయి. భక్తులు రూ.500 టికెట్‌తో ఒకరోజు హోమంలో పాల్గొన్నారు.

మంచు కొండ




కలియుగ వైకుంఠ దైవం వెలిసిన తిరుమలకు వెళ్లే ఘాట్ రోడ్డులో పొగ మంచు భారీగా కురుస్తోంది. కొండలను మంచు కప్పేస్తుండడంతో వెండికొండలా మారింది. పగటి వేళ కూడా వాహనదారులు లైట్లు వేసుకుని వెళ్తున్నారు. తిరుమలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఏర్పడింది. మంచి సోయగాలతో చెట్లన్నీ పచ్చదనాన్ని వెదజల్లుతున్నాయి.

– తిరుమల